తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
19 మే 2026
పేజీలు : 8

# క్రమశిక్షణ, పట్టుదలే లక్ష్య సాధనకు మార్గాలు: కలెక్టర్

○ యువత క్రమశిక్షణతో నిరంతర సాధన చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరు :కలెక్టర్ కోయ శ్రీహర్ష

○ పోలీస్, ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు మెగా మాక్ టెస్ట్ నిర్వహణ

○ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.5,000 చెక్కుల అందజేత

**పెద్దపల్లి, మే 18 (జనంసాక్షి) :**
యువత క్రమశిక్షణతో నిరంతర సాధన చేస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా మాక్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి చేతుల మీదుగా నగదు బహుమతుల చెక్కులను అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000 చెక్కులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ "పోలీస్ యువశక్తి ప్రోగ్రామ్" ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా యువతకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల కొరకు మెగా మాక్ టెస్ట్ మరియు ఈవెంట్స్ నిర్వహించినట్లు తెలిపారు. యువత పోలీస్ ఉద్యోగాల పట్ల పూర్తి అవగాహన కలిగి




ఉండాలని, రాబోయే నోటిఫికేషన్లకు సమర్థంగా సిద్ధమై ఉద్యోగాలు సాధించాలని సూచించారు. లక్ష్య సాధనకు వ్యక్తిగత శిక్షణ, క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన ఎంతో అవసరమని తెలిపారు. పట్టుదలతో కృషి చేస్తే తప్పకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగలరని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కూడా యువతకు ఉపయోగపడే విధంగా మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, పోలీస్ యువశక్తి కార్యక్రమం కోఆర్డినేటర్ లెంకల మహిపాల్ రెడ్డి (ఎక్స్ ఆర్మీ) తదితరులు పాల్గొన్నారు.



## వైశ్య భవన్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,మే 18(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ పట్టణంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మున్సిపల్ చైర్మన్ బిరుదురాధాకృష్ణ కమిషనర్ తిప్పరాజు రమేష్ కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకపోయిన వారి వివరాలను సేకరించడంతో పాటు, ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులు సూచించారు.అదేవిధంగా లబ్ధిదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీ. రమేష్, వార్డ్ అధికారులు,ఏఈ నవ్య,మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

○ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన పడాల పద్మ రెండవ కూతురు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు తీసుకునేందుకు ఆధార్ నెంబర్ తీసుకోవడం లేదని దీనికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మీసేవ రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.శ్రీరాంపూర్ మండలం భీమారం పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రమ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అర్హత పరిశీలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 107/బి/2/2 లో మూడు ఎకరాల విస్తీర్ణం భూమి ఉందని ఇక్కడ కాల్వ లేకున్నా ఉన్నట్లు చూపుతూ 47 గుంటల భూమి మా పేరు నుంచి తొలగించారని దీని సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

○ పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు ఎంతో పారదర్శకంగా సాగుతున్నాయి

○ రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు

○ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం

○ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

వార్త లోపలి పేజీలో

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సుల్తానాబాద్,మే 18(జనంసాక్షి) :**



మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన జూపాక రాహుల్ (27)సోమవారం తన బైకుపై సుల్తానాబాద్ నుండి కాట్నపల్లికి వెళ్ళుచుండగా, బైక్ అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో మృతి చెందాడు. ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్స నిర్వహించేందుకు డాక్టర్ వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి సంవత్సరంన్నర బాబు ఉన్నాడు.నిరుపేద కుటుంబానికి చెందిన రాహుల్ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. శవ పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం చేశారు. భార్య ప్రవళిక దరఖాస్తు మేరకు,కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

## కలం వదిలి..పార్టీలో చేరి..

○మూడు దశాబ్దాలుగా జర్నలిజంలో

○ప్రత్యక్షంగా ప్రజలకు మరింత సేవలు చేయాలని...

○టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత సమక్షంలో చేరిన మజీద్



**ఎల్లారెడ్డిపేట, మే 18, (జనంసాక్షి) :**
తెలంగాణ రక్షణ సేన పార్టీలో రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మజీద్ సోమవారం హైదరాబాద్‌లోని టిఆర్ఎస్ భవన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఆర్ఎస్ నాయకుల సమక్షంలో టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ మజీద్‌తో పాటు సయ్యద్ లాల్ మొహమ్మద్, మహబూబ్ కూడా పార్టీలో చేరారు. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజలకు సేవ చేయడానికి ముందుండాలని ఈ నెల 20 నుండి మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో జెండా పండుగలు నిర్వహించాలని నాయకులకు టిఆర్ఎస్ అధినేత కవిత ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పేద ప్రజల సంక్షేమానికి కృషిచేస్తుందన్నారు. అధికారంలోకొస్తే కవితక్క ఆలోచన విధానం ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని అధినేత కవితక్క నినాదం నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. 29 సంవత్సరాల నుండి జర్నలిస్ట్ ఫీల్డ్‌లో ఉండి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పరోక్షంగా ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేయడం జరిగిందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ, రాష్ట్ర నాయకులుగా, టియూడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షునిగా యూనియన్‌లో పనిచేస్తూ జర్నలిస్ట్‌లకు కూడా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కూడా కొన్ని సంవత్సరాలు పనిచేసి ప్రత్యక్షంగా రాజకీయ రంగ ప్రవేశం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా ఇంచార్జీ దండెం ఆనంద్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్‌సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు నవీనచారీ, నాయకులు వర్ధ సతీష్ కుమార్, వినయ్, కదిరే భాస్కర్‌గౌడ్, కూర సురేష్, సయ్యద్ జావిద్, సుధాకర్ శర్మ, సుమలత శర్మ, గుంటుక సంపత్, కుసుమ విష్ణు, దూస వేణు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం



**సుల్తానాబాద్,మే 18(జనంసాక్షి) :**

రైతులు అధైర్య పడవద్దని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం జూలపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌ను ఎలిగేడు మండలం దూళికట్ట సింగిల్ విండోలను సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామంలో మక్కలు వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, మక్కలు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందుతున్న సదుపాయాలను, ధాన్యం తూకాలను స్థానిక తహసీల్దార్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూజూలపల్లి కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు దాదాపు 24 లారీల ధాన్యం తరలి వెళ్ళిందని, తాను స్వయంగా ఆ ట్రాక్షీట్లను, కాంటాలను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. ఏ ట్రాక్షీట్‌లో కూడా 41.100 లేదా 41.200 కిలోల కంటే ఎక్కువ బరువు వేయలేదని, తూకాలు పారదర్శకంగా సాగుతున్నాయని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాల రచ్చ కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసమే కావాలని రచ్చ చేస్తూ, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విజయరమణ రావు విమర్శించారు. గత ప్రభుత్వాల హయాంలో జూలపల్లి మండలంలో రైతులు పడ్డ ఇబ్బందులు ఇక్కడి రైతులకు బాగా తెలుసన్నారు. ఈసారి హార్వెస్టర్లు ఎక్కువగా నడవడం, వరి కోతలు ఒకేసారి పూర్తికావడంతో పాటు దిగుబడి కూడా భారీగా పెరగడం వల్ల ధాన్యమంతా ఒకేసారి మార్కెట్‌కు వచ్చి కొంత ఇబ్బందిగా మారిందని, దీనిని రైతులు గమనించాలని కోరారు. రైతులు కొంతవరకు ఏఈఓల వద్ద కాకుండా బయట నెంబర్లు వేయించుకోవడం, సరైన ఐడెంటిఫికేషన్ లేకుండా ధాన్యం తీసుకురావడం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. మక్కల కొనుగోలు విషయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేవని మొక్కజొన్న కొనుగోళ్లు కూడా పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తాము, రైస్ మిల్లర్లు, నాయకత్వం కలిసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదనే ఉద్దేశంతో యంత్రాంగం శ్రమిస్తోందని, ప్రభుత్వం ఖచ్చితంగా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోళ్ల విషయంలో చిన్న చిన్న విషయాలను రాద్ధాంతం చేసి రాజకీయాలు చేయడం తగదన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి కటింగులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరుపుతున్నట్టు చెప్పారు. అధికార యంత్రాంగంతో రైస్ మిల్లర్ పై ఒత్తిడి తెచ్చి వడ్ల దిగుమతిని చేయిస్తూ ప్రతిక్షణం పర్యవేక్షణ జరుపుతున్నామని తెలిపారు. ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు



చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేస్తూ రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం సేకరించిన మక్కలకు మార్కెటింగ్ లేకున్నప్పటికీ నష్టాన్ని భరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రజాప్రతినిధుల సహకారంతో కొనుగోళ్లలో పూర్తి స్థాయిలో రైతులకు అన్యాయం జరిగిందని చెప్పారు. క్వింటాలకు 10 కిలోల చొప్పున కటింగులు జరిగాయి అన్నారు. అప్పుడు నోరు మెదపని వారు ఇప్పుడు పారదర్శకంగా కొనుగోలు జరుగుతున్నప్పటికీ రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు , దూళికట్ట సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు పలు గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఆశా వర్కర్లకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## సి,ఐ,టి,యు నాయకులు కోడం రమణ

**సిరిసిల్ల టౌన్ మే 18 (జనంసాక్షి)**

ఆశా వర్కర్లకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు వచ్చే విధంగా చూడాలని సి,ఐ,టి,యు నాయకులు కోడం రమణ ఎం, ఎల్, ఏ, కేటీఆర్ ను కోరారు. సిరిసిల్లలోని ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయం ముందు సి,ఐ,టి,యు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశా వర్కర్లకు ప్రతినెల 1వ తేదీన18 వేల వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బకాయిలు అందించి, పనిబారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే, కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఆత్మీయ సన్మానం..

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :**

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మున్నూరుకాపు సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ ఆశయాలను ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయనకు లభించిన ఈ బాధ్యత సమాజానికి మరింత సేవ చేసే అవకాశాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా..

## ప్రజలకు అవగాహన..ఉప్పు తగ్గిద్దాం - బీపీ నియంత్రిద్దాం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, శారీరక వ్యాయామం లోపం, అధిక ఉప్పు మరియు జంక్ ఫుడ్ వినియోగం కారణంగా హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ వ్యాధి గుండెపోటు, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. హైపర్‌టెన్షన్‌కు చాలా సందర్భాల్లో ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడంతో దీనిని "నిశ్శబ్ద హంతకుడు"గా పిలుస్తారు. అందువల్ల ప్రతి ఒక్కరూ 30 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత క్రమం తప్పకుండా రక్తపోటు పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచిస్తున్నారు. హైపర్‌టెన్షన్ నియంత్రణకు మరియు నివారణకు ఆరోగ్య నిపుణులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, ఉప్పు, నూనె పదార్థాలు మరియు జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించడం అవసరమన్నారు. అలాగే పండ్లు, ఆకుకూరలు అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. ధూమపానం, మద్యపానం పూర్తిగా మానుకోవాలని, మానసిక ఒత్తిడిని తగ్గించుకునే అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. ఇప్పటికే బీపీ సమస్యతో బాధపడుతున్న వారు వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడుతూ, తరచుగా రక్తపోటు పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు తెలిపారు. "మీ రక్తపోటు తెలుసుకోండి – మీ గుండెను కాపాడుకోండి" అనే సందేశంతో ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్స వాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సమీప ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత బీపీ పరీక్షలు చేయించుకోవాలని కోరారు.



## మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మట్ల సోమయ్యను మండల నాయకుల ఘన సన్మానం

మల్లాపూర్, మే 18(జనంసాక్షి)

మండల కేంద్రంలోని మన కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం మల్లాపూర్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మాట్లసోమయ్యను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు..కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని నాయకులు ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంఅనే నినాదంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బద్దం బద్దం విజయ నర్సారెడ్డి , సర్పంచులు కిరణ్, వెంకటరెడ్డి, వెంకటేష్, వార్డ్ మెంబర్లు, మార్కెట్ డైరెక్టర్లు నూతిపెల్లి రాజాం , గాజుల రాజారెడ్డి, నాయకులు సిరిపురం రవీందర్, రాఘవులు, సురేష్, నత్తి రాము, ఎదలాపురం రమేష్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సి సి కెమెరా పనులను ప్రారంభించిన ఎస్సై గణేష్

**ముస్తాబాద్ మే 18 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముస్తాబాద్ స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం కోసం నూతన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ ముస్తాబాద్ పట్టణంలో నూతన సిసి కెమెరా పనులను ప్రారంభిస్తూ ప్రజలకు రక్షణగా ఉండాలంటే సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి వేసవికాలంలో ఇండ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లడం జరుగుతుంది. ప్రతి ఇంటికి సిసి కెమెరా ఏర్పాటు చేసుకోవాలి. నూతనంగా ఏర్పాటుచే చేస్తున్న సి సి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి వారం రోజుల లోపు సిసి కెమెరాను ఏర్పాటు పూర్తి అయితాయి పట్టణ వ్యాపారస్తులు సిసికేములకు సహకరించాలి. మీకు దూసిన ఆర్థిక సాయం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , ఉపసర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, మాజీ సర్పంచులు మట్ట రమణారెడ్డి, దేవేందర్ నాయక్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కనమేనీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండెల శ్రీనివాస్, మిరుదొడ్డి భాను, ఉచ్చిడి మోహన్ రెడ్డి, భాను, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ కాసిం, వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# దమ్ము ధైర్యం ఉంటే అవినీతిని నిరూపించు

- మచ్చలేని నాయకున్ని!!! సొసైటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- రాజకీయంగా ఎదుర్కొనకనే తప్పుడు ఆరోపణలు!!! ఆడిట్లో ఏ గ్రేడ్!
- రూర్బన్ నిధులు దుర్వినియోగం చేసింది మీరు కాదా
- ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ లో సుల్తానాబాద్ సంఘానికి చోటు
- నీకు సంఘంలో కనీసంసభ్యత్వం లేదు నిరూపించకపోతే పరువు నష్టం దావా వేస్తా?
- రెండు కోట్లు అంటూ చాటుకు మాట్లాడుతున్నారు
- కోట్ల సంగతేంటి!!! ఏడు కోట్లు ఉన్న సంఘాన్ని 40 కోట్లకు తీసుకువచ్చా
- రైతు సేవలో 13 సంవత్సరాలు పనిచేశా
- తిరిగి ఎన్నికలు పెడితే పోటీ చేయడానికి సిద్ధం
- విలేకరుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్




**సుల్తానాబాద్,మే 18(జనంసాక్షి):** తనను రాజకీయంగా ఎదుర్కో లేకనే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, సీడ్స్ అమ్మకాల పేరుతో, అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని, దమ్ము ధైర్యం ఉంటే తన అవినీతిని నిరూపించాలని, సీడ్స్ అమ్మకాలకు సహకార సంఘానికి ఎలాంటి సంబంధం లేదని, అట్టి సంఘటనపై సంబంధిత విజిలెన్స్ పోలీస్, టాస్క్ ఫోర్స్ అధికారులు విచారణ చేశారని, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయ సమావేశ మందిరంలో సభ్యులతో కలిసి శ్రీగిరి శ్రీనివాస్ విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల సుదీర్ఘ రైతు సేవలు చేసి మచ్చలేని నాయకునిగా గుర్తింపు పొందిన తనను, తిరిగి సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నిక కాకుండా అడ్డుకునేందుకే అక్రమార్గంగా బి ఆర్ ఎస్ నేతలు ప్రెస్ మీట్ పెట్టి, అర్థం అర్థం లేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తన అవినీతి అక్రమాలను నిరూపించకపోతే పరువు నష్టం దావా వేస్తానని, న్యాయవాదిని కూడా సంప్రదించినట్లు తెలిపారు. ఒక రైతు వద్ద సీడ్ అమ్మి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. సుల్తానాబాద్ సహకార సంఘాన్ని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే, ఇప్పటికీ 15 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకొని సందర్శించి ఇక్కడి రుణాలు వ్యాపారాలపై తెలుసుకొని వెళ్లారన్నారు. గత ప్రభుత్వ హయాంలో సుల్తానాబాద్ మండలానికి రూర్బన్ నిధులు 300 కోట్లు మంజూరు అయితే, మీ నిర్లక్ష్యంతో 30 కోట్లు కూడా ఖర్చు పెట్టకుండా దుర్వినియోగం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. 2000 మంది సభ్యత్వం ఉన్నటువంటి సుల్తానాబాద్ సహకార సంఘంలో ఇంకా సభ్యత్వం కావాలని అడుగుతున్నారని తెలిపారు. రూర్బన్ నిధులతో గోదాములు, షటర్లు నిర్మాణం చేసి నేడు ఏదో రూపకంగా వినియోగించుకుంటున్నామని, ఏ ఒక్క షెటర్ కూడా నిరుపయోగంగా లేదన్నారు. కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వాటర్ ప్లాంట్ తాత్కాలికంగా నిలిపివేశామని, కొనుగోలు కేంద్రాలు అయిపోగానే వాటర్ ప్లాంట్ యధావిధిగా నడుస్తుందన్నారు. సూపర్ మార్కెట్లో ప్రజలకు రైతులకు తక్కువ ధరకే అన్ని నిత్యవసరాల సరుకులు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నామని తెలిపారు. ప్రతి పని పరదర్శకంగా చేస్తున్నామని ఆరు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సభ్యులందరి ఆలోచన విధానం మేరకే పని చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకు అనుమతి రానందున దానికి సంబంధించి అన్ని డాక్యుమెంట్లు సమర్పించామని, అనుమతి రాగానే లైసెన్స్ తీసుకొని పెట్రోల్ బంకును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్నటువంటి 20 సంఘాలలో,ఏ సంఘంలో లేని విధంగా, రైతులకు ఆరు శాతం డివిడెండ్ పంచిన ఘనత సుల్తానాబాద్ సంఘానికి దక్కిందన్నారు. ఇప్పటివరకు రైతులకు 75 లక్షల లాభాల డివిడెండును పంచి నట్లు తెలిపారు. సిబ్బందికి ప్రతి నెల పారదర్శకంగా జీతాలను అందజేస్తున్నామని, భారతదేశంలో పదివేల సంఘాలను ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజర్ క్రింద అనుసంధానం చేసే ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, తెలంగాణ రాష్ట్రంలో 313 సంఘాలు ఎంపిక కాగా, అందులో సుల్తానాబాద్ సంఘం ఒకటిగా ఎంపిక కావడం, సంఘానికి ఉన్నటువంటి ఆదర్శభావాలన్నారు. జిల్లాలో 20 సంఘాలు ఉంటే సుల్తానాబాద్ సహకార సంఘానికి ఏ ప్లేస్ గ్రేడ్ వచ్చిందని, ఆడిట్లో సి గ్రేడ్ ఉంటే ఏ గ్రేడ్ కు తీసుకువచ్చిన ఘనత మాకే దక్కిందన్నారు. సుల్తానాబాద్ సహకార సంఘం నష్టాల్లో ఉందని దుష్ప్రచారం చేయడం సరికాదని, 25 లక్షలు లాభాల్లో ఉందని స్పష్టం చేశారు. సంఘంలో 750 మంది రైతులు షేర్ల రూపంలో పెట్టుబడులు పెట్టారని గుర్తు చేశారు. ఏడు కోట్లతో ప్రారంభమై, నేడు 40 కోట్లకు చేరిందన్నారు. రెండు కోట్ల ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు కోట్ల నష్టం ఎక్కడ జరిగిందో నిరూపించాలని డిమాండ్ చేశారు. ముఖం లేని వారు చాటుకు ఎన్ని గుసగుసలు పెట్టిన రైతులు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, నేను ఎన్నడు చెరువుకుంటల మట్టిని అమ్ముకున్న దాఖలాలు లేవని, నేను ఏం తప్పు చేశానో నిరూపించాలని శ్రీగిరిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇకపై పిచ్చికూతలు కూ స్తే సహించేది లేదని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సంఘ డైరెక్టర్లు కూకట్ల ఓదెలు, సుగుణాకర్, బండ గోపాల్, లచ్చయ్య, కమలమ్మ, గెల్లు పద్మ, సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, మహమ్మద్ రఫీ క్, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల అందజేత

**నిజామాబాద్ సిటీ మే 18 జనంసాక్షి :** జిల్లాలో పని చేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు 2026 - 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడత అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్, కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.నర్సింలు, భూపతి, సాయిప్రసాద్, రాందయానంద్, శ్రీకాంత్, గౌస్, మాజీద్ తదితరులు కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాంకు రెనె గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ కు విశేష స్పందన

**మల్లాపూర్ మే18( జనంసాక్షి)** మండలంలోని సాతారం గ్రామంలో రెనె గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ చైర్మన్ డా" బంగారుస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ మరియు కోరుట్ల రెనీ (ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ ) హాస్పిటల్ వైద్యుల వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఆపరేషన్ లు అవసరం ఉన్న వారికి ఆరోగ్య శ్రీ ద్వారా కరీంనగర్ రెనీ హాస్పిటల్ లో ఆపరేషన్ కూడా ఉచితంగా చేస్తామని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.సమీర్ గారు మరియు డాక్టర్.శివ మరియు హాస్పిటల్ సిబ్బందిపాల్గొనడం జరిగింది.రెనీ హాస్పిటల్ వైద్యులకు గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి కిషన్ గౌడ్,ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి సాల్వాతో సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మరియు ,కట్కం బుచ్చిరెడ్డి, కూర్మ రాజారెడ్డి, గుర్రపు నర్సయ్య, చెక్కపెల్లి మహేష్ ,గ్రామ పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**ఎమ్మెల్యే విజయరమణా రావు**

**ఎలిగేడు,మే 18(జనంసాక్షి) :** సోమవారం మండల పరిధిలోని దూళికట్ట గ్రామ సింగిల్ విండో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయ రమణా రావు తాహసీల్దార్ ,మండల వ్యవసాయ అధికారులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అందుతున్న సదుపాయాలను ,ధాన్యం తూకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసమే ప్రతి పక్షాల రచ్చ చేస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే కావాలని రచ్చ చేస్తూ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే విజయ రమణా రావు విమర్శించారు.రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవు అని తెలిపారు.ఎలాంటి కటింగులు లేకుండా పారదర్శకంగా వడ్లు కొనుగోలు జరుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 18 (జనంసాక్షి)** ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని వేములవాడలోని ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు



కనీస వేతనాలు రూ 18 వేలు ఇవ్వాలని, ఆశ వర్కర్ల అందరిని పర్మినెంట్ చేయాలన్నారు.ఆశ వర్కర్లకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, ఆశ యూనియన్ నాయకులు ఉమా, జ్యోతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## కిషోర బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

### బస్తీ దవాఖానలో రక్తహీనత, డయాబెటిస్‌పై అవగాహన

**రాయికల్, మే 18 (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ కేంద్రంలోని బస్తీ దవాఖానలో సోమవారం కిషోర బాలికలకు రక్తహీనత (అనీమియా), డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కే ఎంఓ డా. కస్తూరి రేవతి మాట్లాడుతూ కిషోర బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రక్తహీనత, షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన మందులను అందిస్తున్నట్లు తెలిపారు. రక్తహీనత తీవ్రంగా ఉన్న బాలికలను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యుడు డా. సబీర్ మొహమ్మద్, హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్టాఫ్ నర్స్ వసంత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మెప్మా ఆర్పీలు,కిషోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం చేయాలి:బంద్ పోస్టల్ ఆవిష్కరణ

### బందుకు సహకరించాలని తహసిల్దార్, ఎస్సైలకు ముందస్తు వినతిపత్రం అందజేత..

**గంభీరావుపేట మే 18(జనంసాక్షి);**
ఏఐఓసిడి ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ ను విజయవంతం చేయాలని మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేశం, ఈరవేణి సంజీవ్ పిలుపునిచ్చారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రం లో మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. బంద్ పురస్కరించుకొని ముందస్తుగా తహసిల్దార్, ఎస్ఐలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ మందుల విక్రయాల ద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు, ఆంటీబయాటిక్ నార్కోటిక్ తదితర మందులు నేరుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధిక డిస్కౌంట్లతో ఆన్లైన్ వ్యాపారం చేస్తూ మెడికల్ షాప్ లపై జీవనాధారం కొనసాగిస్తున్న పలువురు చిన్న వ్యాపారాలు ఆన్లైన్ వ్యాపారం ద్వారా రోడ్డున పడే అవకాశాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వాటిని నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వ్యాపారంపై ఉన్న రెండు జీవోలు తక్షణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవోల రద్దు కొనసాగే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ బందుకు సహకరించాలని కోరారు. నిత్యం బీపీ, షుగర్ తదితర మందులు వాడే ప్రజలు ముందస్తుగా మందులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల మెడికల్ అసోసియేషన్ చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.



## పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి చక్కగా చదివిస్తాం



**రాయికల్ (జనంసాక్షి):**
కార్పొరేట్ స్థాయి విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు. సోమవారం రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో విద్య వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం,తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.అనంతరం కూలీలకు ఉపాధ్యాయులు ఎండ వేడిమిని నుండి ఉపశమనం పొందడానికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి,జడ్పీహెచ్ఎస్ ఆలూరు ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య,ఉప సర్పంచ్ సల్ల మహేష్, ఉపాధ్యాయులు ఆకు రమేష్,కురిమిళ్ళ మల్లేష్,వార్డు సభ్యులు వేల్పుల జీవరత్నం,నల్లాల శేఖర్,చిలుక సంజీవ్,ఫీల్డ్ అసిస్టెంట్ గాజెంగి నర్సయ్య,కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## కనకం వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

**గోదావరిఖని, జనంసాక్షి :**
కరీంనగర్ పాత జిల్లా పరిధిలో కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కమిటీని కరీంనగర్ లోని తారక్ హోటల్లో ఏకగ్రీవంగా కనకం కుటుంబ సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా కనకం కనకయ్య, నర్సాపూర్ న్యాయ సలహాదారులుగా కనకం వంశీ కిరణ్, చొప్పదండి అధ్యక్షులుగా కనకం సమ్మయ్య , ముత్తారం ఉపాధ్యక్షులుగా కనకం తిరుపతి , ముత్తారం కనకం సారయ్య, గంగిపల్లి కనకం తిరుపతి, తేలుకుంట ప్రధాన కార్యదర్శిగా కనకం సుధాకర్, పోలంపల్లి ఉప ప్రధాన కార్యదర్శులుగా కనకం శంకర్ బాబు, కరీంనగర్ కనకం శ్రీనివాస్, ముత్తారం కనకం వెంకటస్వామి , లక్ష్మన్న పల్లె కోశాధికారిగా కనకం శ్రీనివాస్, మొలంగూర్ సహాయ కార్యదర్శులుగా కనకం అంజి, పోలంపల్లి కనకం రవీందర్, గంగిపల్లి కనకం నరసయ్య, పర్లపల్లి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కనకం నాగరాజు, గట్టుదుద్దెనపల్లి కనకం అశోక్, పచ్చునూర్, కనకం అవినాష్ గొడిశాల, ప్రెస్ మీడియా ఇన్చార్జి కనకం విద్యాసాగర్, ముత్తారం సాంస్కృతిక కార్యదర్శిలు కనకం వెంకట్ , మంగలి పల్లి కనకం శంకర్ , భూపతిపూర్ లతోపాటు 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి కనకం కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కమిటీని కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు కనకం రమణయ్య మొలంగూర్ గారు ప్రకటించినారు.కనకం కుటుంబం సంక్షేమానికి నిబద్ధతతో పనిచేస్తామని ఎన్నికైన నూతన కమిటీ తెలియజేసినది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను కూడా ఎన్నుకుంటారని, కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని వ్యవస్థాపకులు కనకం రమణయ్య తెలిపారు.

## ప్రచార ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం




**కామారెడ్డి ప్రతినిధి, మే 18 (జనంసాక్షి)**
భారత ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో 7 మండలాలు (బ్లాకులు) 14 గ్రామ పంచాయతీలు గుర్తించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), డీటీడబ్ల్యువో సౌజన్య సంబంధిత శాఖల అధికారులు పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా అధికారుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లాలో కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించగా, మండల స్థాయిలో ఎంపీడీవోలను నోడల్ అధికారులుగా, గ్రామ స్థాయిలో పంచాయత్ కార్యదర్శులను గ్రామ నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.రోజువారీ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మే 18 నుండి మే 25, 2026 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవగాహన కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.




## రత్నాలపల్లి గ్రామాన్ని సందర్శించిన కోరుట్ల సీఐ

**ఉమ్మడి మేడిపల్లి,మే 18 (జనంసాక్షి):**
మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం రత్నాలపల్లి గ్రామంలో మేడిపల్లి పోలీస్ ఏర్పాటు చేసిన సామాజిక అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల సీఐ కె.లక్ష్మీనారాయణ పాల్గొని ప్రజలను ఉద్దేశించి సైబర్ క్రైమ్, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి తో పాటు, కానిస్టేబుల్ నాగరాజు, రాజలింగంపేట గ్రామ సర్పంచ్ చారి, ఉపసర్పంచ్ రాజు, నీరటి మల్లేశం, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ నాగార్జున, ఎస్ఐ సుధీర్ రావు లకు వినతి పత్రం అందజేత

**జనం సాక్షి రాయికల్ :**
20న బందుకు సహకరించాలి ఆన్లైన్లో ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న తలపెట్టిన బందును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రాయికల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ నాగార్జున, ఎస్ఐ సుదీర్ రావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గరిపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా మందులు కావలసినవారు ఒకరోజు ముందే కొనుగోలు చేసుకోవాలని కోరారు. బందుకు ప్రతి మెడికల్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిపురం గణేష్, సభ్యులు గడ్డల శ్రీనివాస్, రంజిత్, నాగమల్లశ్రీకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య రక్షణ కు హెల్త్ ఇన్సూరెన్సే అండ

## మెడికవర్ ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం




**కరీంనగర్ అర్బన్, మే 18 (జనంసాక్షి) :** మనిషి ఒక్కసారి తీవ్ర అనారోగ్యం పాలైతే అప్పటి వరకు దాచుకున్న డబ్బంతా వైద్యానికే ఖర్చవుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో మన సేవింగ్స్‌లో కొంత ఖర్చుపెట్టి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే మానసిక ప్రశాంతతతో జీవించవచ్చని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని వీ - పార్క్ హోటల్‌లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హెల్త్‌టాక్, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... ఇన్సూరెన్స్ ఉన్న పేషెంట్లకు రోగి ఆర్థిక పరిస్థితిని కాకుండా, అతనికి అవసరమైన వైద్యాన్ని సమయానికి అందించేందుకు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య సమస్య వచ్చిన తర్వాత ఆందోళన చెందడం కంటే ముందుగానే ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ఉత్తమమని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సుమారు 150 మందికి నిపుణులైన వైద్యులు సేవలందించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించి తక్షణ రోగ నిర్ధారణ చేశారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిభిరం, హెల్త్‌టాక్ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ లోకేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ తాహా, స్టార్ హెల్త్ జోనల్ మేనేజర్ కుమార్ గోపు, డివిజనల్ మేనేజర్ కదార్ల శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ మాదాసు సాగర్, హెచ్ఆర్ హరీష్ బండారి, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని బిఆర్ఎస్ నాయకులు ధర్నా



**జనంసాక్షి గంగాధర మండలం:** బండి భగీరథ పై పోక్సో కేసు నమోదు చేసి పోలీసులు అరెస్టు చేసిన తన కొడుకును కేసు నుండి తప్పించడానికి సహాయపడిన కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు.సోమవారం మదురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ నాయకులు బైటాయించి రాస్తారోకో చేశారు బండి సంజయ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు బండి సాయి భగీరథ మైనర్ బాలికపై అఘాయిత్యం చేసి అత్యాచారానికి పాల్పడితే అతన్ని కాపాడటానికి కేసు నుండి తప్పించేందుకు తొమ్మిది రోజులు తన కొడుకును బండి సంజయ్ దాచీపెట్టాడని అన్నారు బాధ్యాయుతమైన పదవిలో ఉండి రేపిస్ట్ అయిన అతని కొడుకును కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నం చేసిన బండి సంజయ్ ను వెంటనే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు.నాయకులు సాగి మహిపాల్ రావు.ఆకుల మదు.కరభూజ తిరుపతి గౌడ్.మామిడి అఖిల్.ముక్కెర మల్లేశం.ఉప్పుల గంగాధర్.ఎండి నజీర్ హుస్సేన్.కంకణాల విజేందర్ రెడ్డి.పంజాల అంజన్న.వడ్లూరి ఆదిమల్లు.జోగు సాగర్.గడ్డం స్వామి.నిమ్మనవెని ప్రభాకర్.నాగరపు సత్తన్న. గంగాధర సంపత్.సముద్రాల అజయ్.దోమకొండ మల్లన్న.నరుకుల్ల గంగన్న. మరియు నియోజకవర్గంలోని ఆరు మండలాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**రామగిరి జనం సాక్షి:** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు సోమవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 200 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 57 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 14 మంది ఉద్యోగులు హాజరై, 12 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటు జియం బి.వి.సత్య నారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు గంగాధర్, కోట రవీందర్ రెడ్డి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్




**కామారెడ్డి ప్రతినిధి, మే 18 (జనంసాక్షి)** 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కామారెడ్డి బీసీ బాలికల వసతి గృహ విద్యార్థినులు జె. నాగశ్రావణి, టీనా లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ అభినందించి సన్మానించారు.ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు గాను 482 మార్కులు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజారా భవన్ లో పదో తరగతి ఇంటర్మీడియట్ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, రూ.10,000 నగదు బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు.కామారెడ్డి జిల్లా నుండి మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.



## పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గ క్యాంప్ కార్యాలయం లో సోమవారం పాలకుర్తి, అంతర్గం మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ హాజరై పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకలాపాలు, జనగణన కార్యక్రమం, ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఇంటింటికి తీసుకెళ్లాలని కోరారు. అలాగే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ప్రజాభిమానాన్ని మరింత పెంచేందుకు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే కార్యక్రమాల్లో అందరూ ఐక్యంగా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల కోసం ఎం పిని కలిసి వినతిపత్రం అందజేసిన రేగుంట సర్పంచ్ తీట్ల లహరి రాజేష్



**మల్లాపూర్ మే18 (జనంసాక్షి)** జగిత్యాల పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను కలిసిన రేగుంట సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ వారి గ్రామంలోని పలు సమస్యలపై వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. గ్రామంలో పల్లె దవాఖాన భవనం శిథిలావస్థకు చేరడంతో అట్టి భవనాన్ని కూల్చి కొత్త భవనాన్ని నిర్మించవలసిందిగ మరియు అంగన్‌వాడీ భవనాల గురించి మరియు గ్రామంలో ఉన్న తదితర సమస్యలను కూడా ఎం పి అరవింద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ పట్టణ అధ్యక్షుడు లవంగ శివ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, బిజెపి ఐ.టి సెల్ కన్వీనర్ బండారి వెంకటేష్ వార్డు సభ్యులు బాస రాజారెడ్డి, కుందేళ్ల వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ షాపుల బందుకు ప్రజలు సహకరించాలి

**మల్యాల మే 18 (జనంసాక్షి)** ఆల్ ఇండియా కెమిస్ట్రీ అండ్ గెస్ట్ పిలుపుమేరకు మే 20వ తేదీ బందు నిర్వహిస్తున్న సందర్భంగామల్యాల మండలం మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో శ్రీనివాస్ కు ఎస్సై నరేష్ కు వినతిపత్రం సమర్పించారు.ఆన్లైన్లో ద్వారా మందుల విక్రయాలను నియంత్రించాలని,కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు బందుకు సహకరించాలని ఎవరైనా మందులు కావలసినవారు ఒకరోజు ముందే కొనుగోలు చేసుకోవాలని మండల మెడికల్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## ధర్నాలో బి,ఆర్,ఎస్,వి నాయకుడి అస్వస్థత

**సిరిసిల్ల టౌన్ మే 18 (జనం సాక్షి)** సిరిసిల్లలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అస్వస్థతకు గురై అక్కడికక్కడే కింద పడిపోయారు. వెంటనే పోలీసులు, పార్టీ నాయకులు అప్రమత్తమై ఆయనను సమీప హాస్పిటల్‌కు తరలించారు.ప్రస్తుతం హాస్పిటల్‌లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, యూత్ నాయకులు, విద్యార్థి నాయకులు హాస్పిటల్‌కు చేరుకుని పరామర్శించారు. అలాగే ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# శ్రీ సత్యసాయి ఆశ్రమంలో అనాధ బాలల ఆత్మీయ కలయిక..

## ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు..

**జమ్మికుంట, మే 18 (జనంసాక్షి):** జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల శ్రీ సత్యసాయి సదన్ లో 30 మంది అనాధ పిల్లలు 28 సంవత్సరాల క్రితం చేరి తగు విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడ్డారని ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరాములు మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యనభ్యసించి కోట స్థిరపడ్డవారు మధుకర్ మంచిర్యాల జిల్లా మంథని లో అగ్రికల్చర్ ఏవో గా,తంగాలపల్లి నాగరాజు హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా,అలాగే బండారి రాజు శ్రీ సత్య సాయి ఆశ్రమం జమ్మికుంట లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారని, నాంపల్లి సతీష్ కరీంనగర్ లో గల ఫ్రీడమ్ ఫైటర్ ట్రస్ట్ స్పెషల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారని,నాంపల్లి రేణుక, దీప్తి, సాయి భవాని, సుకన్య హైదరాబాదులో గల ప్రముఖ హాస్పిటల్స్ లో పనిచేస్తున్నారని, సమతా, స్వరూప సిరిసిల్ల జిల్లా నాంపల్లి గ్రామం లో సొంతంగా టైలరింగ్ వర్క్ చేస్తున్నారని, సామి దాస్, నవీన్ సొంతంగా ఆటో కొనుగోలు చేసి జీవనం వెల్ల తీస్తున్నారని ఆయన తెలిపారు. నేను ఉన్నంత వరకు ఈ ఆశ్రమాన్ని సక్రమంగా నడిపిస్తానని నా తదనంతరం ఈ ఆశ్రమాన్ని ఆశ్రమంలో ఉన్న పిల్లల బాగోగులు చూసుకునే బాధ్యత ఈఅనాథ పిల్లలదే అని తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు అందరూ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి ఆశ్రమం మాకు జీవితాన్నిచ్చిందని,ఈ సహకారాన్ని ఎప్పుడు మేము మర్చిపోలేమని,అన్ని రకాలుగా సాయి ఆశ్రమంలో ఉన్న విద్యారులందరికీ ఏదో ఒక విధంగా సహాయపడతామని వారు తెలిపారు.మా పిల్లల విద్యాభ్యాసానికి సహకరించిన కాకతీయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు అవిర్నేని సుధాకర్ రావుకి,విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు శ్రీ ఏభూషి రామస్వామి కి,గౌతమీ హై స్కూల్ కరస్పెండెంట్ విజేందర్ రెడ్డికి,జయ భారతి హై స్కూల్ సామల ప్రతాపరెడ్డికి, హాస్టల్ వార్డెన్ సమ్మెట రఘుకి, ఇందిరాలకి, సాయి సేవ సంఘ్ సమితి సెక్రటరీ అరుణ ప్రదీప్ రెడ్డికి, డాక్టర్ సత్యం సావిత్రిల కి,మా పిల్లలకు అన్ని రకాలుగా సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా ప్రత్యేకమైనటు వంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.






## శ్రమశక్తి అవార్డు గ్రహీత మల్లికార్జున్‌కు ఘన సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి:** గోదావరిఖని జీడీకే-11వ బొగ్గు గనికి చెందిన ఉద్యోగి, సీనియర్ కార్మిక నాయకుడు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పి. మల్లికార్జున్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రదానం చేసిన "శ్రమశక్తి అవార్డు" సందర్భంగా సోమవారం గని ఆవరణలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, మేనేజర్ మల్లేశం, అధికారులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని మల్లికార్జున్ సేవలను ప్రశంసించారు. 1992 సంవత్సరం నుంచి జీడీకే-11వ గనిలో విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ కార్మికులు, అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ కార్మిక వర్గ సంక్షేమానికి విశేష కృషి చేశారని కొనియాడారు. అవార్డులు, ప్రోత్సాహకాలు ప్రతి నాయకుడిలో మరింత బాధ్యతను పెంచుతాయని, భవిష్యత్తులో కూడా కార్మికుల శ్రేయస్సు కోసం ఆయన సేవలు కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే సింగరేణిలో భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు కోసం మల్లికార్జున్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ల నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కెంగెర్ల మల్లయ్య, యాదగిరి సత్తయ్య, నాయిని శంకర్, గొడిసెల నరేష్, కెనడీ, వాసర్ల జోసఫ్, సంపత్, శేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్, సేఫ్టీ ఆఫీసర్ మల్లేశం, అలాగే సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కెఎస్ వాసు, పి. శ్యామ్‌సుందర్, నాగుల శంకర్ తదితరులు పాల్గొని మల్లికార్జున్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## తండ్రియాల ఎక్స్ రోడ్ వద్ద రైతుల ధర్నా

**కథలాపూర్, మే 18(జనంసాక్షి )** కథలా పూర్ మండల తాండ్రియాల గ్రామంలో ఎక్స్ రోడ్ వద్ద సోమవారం రోజున రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించరు వరి కొనుగోలులో ఉపరితమైన జ్ఞాపకం జరుగుతుందని తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు తెలియజేసారు.వరి ధాన్యం కొనుగోలు ఆలస్యనికి నిరసన చేస్తున్న రైతులకు మద్దతుగా ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి మరియు రైతులు పాలుగొనడం జరిగింది.




## ప్రెస్ మీట్ పాల్గొన్న సీఐ లక్ష్మీనారాయణ

**కథలాపూర్, మే 18 (జనం సాక్షి ):** కథలాపూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో కోరుట్ల సి ఐ.లక్ష్మీనారాయణ ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. సిఐ మాట్లాడుతూ మండలంలోని యువకులు గంజాయి కి దూరంగా ఉండాలి చిన్న పిల్లలకు బైక్ ఇచ్చి యాక్సిడెంట్లకు గురికాకుండా చూడాలని తల్లితండ్రుల బాధ్యత అని అన్నారు.ప్రతి ఒక్కరు బైకు నడుపుతున్న వారు హెల్మెట్ పెట్టుకొని సురక్షితంగా పోవాలని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ ఎస్సై కిరణ్ పాల్గొనడం జరిగింది.




# మే 18 నుండి 25 వరకు గిరిజన సంక్షేమ ప్రత్యేక అవగాహన క్యాంపులు

## గిరిజన ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వంద శాతం సద్వినియోగం చేసుకోవాలి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేర్చడమే ముఖ్య ఉద్దేశ్యం: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని, ( జనంసాక్షి ) : కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "జన జాతీయ గరిమా ఉత్సవం 2026" (జన భాగీదారి అభియాన్) కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం బట్టుపల్లి గ్రామం ఎంపిక చేయబడినట్లు, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారికంగా ప్రారంభించినట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మే 18 నుండి మే 25 వరకు బట్టుపల్లి గ్రామంలో గిరిజన ప్రజల కోసం ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్క గిరిజన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలను వంద శాతం చేరవేయడమే ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్, పి యం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పి యం జన ధన యోజన, అటవీ హక్కుల చట్టం పట్టా, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఉచిత ఆరోగ్య సేవలు ప్రతి ఒక్క అర్హునికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బట్టుపల్లి గ్రామ గిరిజన ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో బొమ్మ శ్రీరామ్ కి గజమాలతో సత్కారం


**గన్నేరువరం, మే 18 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నియమించిన మున్నూరుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా ఎన్నికైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తొలిసారిగా కరీంనగర్ వస్తున్న సందర్భంగా గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు వద్ద మున్నూరు కాపు సంఘం మండల నాయకులు, సంఘ సభ్యులు అందరూ కలిసి బొమ్మ శ్రీరామ్ కి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కటకం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గొంటి సంతోష్, చీమలకుంటపల్లి గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్, గోపాల్పూర్ సర్పంచ్ కవిత - సంతోష్, పురంశెట్టి బాలయ్య, గొల్లపల్లి రవి, బొడ్డు భూపతి, మున్నూరు కాపు యువజన సంఘం మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు పుల్లెల నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలయ్య, నరసింహులు, వీరయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అద్భుతం

**○పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ శస్త్ర చికిత్స విజయవంతం చేసిన వైద్యులు**

**○వైద్య బృందాన్ని అభినందించిన సూపరిండెంట్ డాక్టర్. కే శ్రీధర్**



పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :
జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన 38 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి మరియు మూత్రం సరిగా రాకపోవడం వంటి సమస్యలతో సోమవారం జిల్లా ఆసుపత్రి, పెద్దపల్లికి వచ్చారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో గర్భసంచి కుడివైపున పేగులు మరియు మూత్రాశయం మధ్యలో సుమారు 10 సెం.మీ పరిమాణంలో క్లిష్టమైన గడ్డ (బ్రాడ్ లిగామెంట్ ఫైబ్రాయిడ్) ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా తొలగించడం కష్టమైన ఈ గడ్డను జిల్లా ఆసుపత్రి నిపుణులైన వైద్యుల బృందం ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు)తో పాటు అత్యంత క్లిష్టమైన బ్రాడ్ లిగామెంట్ ఫైబ్రాయిడ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి గడ్డను పూర్తిగా తొలగించారు. ఇట్టి సర్జరీ లో స్వయంగా సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పాల్గొన్నారు మరియు జనరల్ సర్జన్ డాక్టర్ కుమార స్వామి, గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక మరియు అనేస్తేషియా డాక్టర్ కృష్ణవేణి, పాల్గొన్నారు. ఈ సర్జరీ చేసిన వైద్య బృందశీను, ఓటి సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో త్వరలో పైల్స్ మరియు ఫిస్టులా లాంటి కిందభాగం ఆపరేషన్స్ కి లేజర్ సర్జరీ ప్రారంభిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రజలందరూ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు..ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

సుల్తానాబాద్,మే 18(జనంసాక్షి) :
గతంలో తాము విద్యను అభ్యసించిన పాఠశాలపై ఉన్న ప్రేమ తాము కలిసి చదువుకున్న విద్యార్థుల స్నేహం తిరిగి ఒక్క చోటికి చేర్చింది. మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలోని చార్వాక హై స్కూల్ లో 2001-2010 సంవత్సర కాలంలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఒకచోట చేరి ఆడి పాడి గత స్మృతులను నెమరు వేసుకున్నారు. వారి బాల్యంలో చేసిన అల్లరులు గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం అప్పుడు విద్య నేర్పించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ నోముల రాజిరెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ రాజీనామా చేయాలంటూ కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆందోళన




**కరీంనగర్ టౌన్ మే 18, ( జనంసాక్షి)**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం తీవ్ర నిరసన కార్యక్రమం నిర్వహించాయి. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద భారీ ఎత్తున చేరుకున్న నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలని కోరుతూ నిరసనకారులు ప్లకార్డులు ప్రదర్శించారు. బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగుతున్నంత కాలం బాధితురాలికి న్యాయం జరిగే అవకాశాలు ఉండవని ఆరోపిస్తూ, వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకుని బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లో భారీ ఫ్లెక్సీలు ప్రదర్శించిన బీఆర్ఎస్ నాయకులు, వాటిని దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. అయితే పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశముందని భావించిన పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని వారిని అడ్డుకున్నారు. ఫ్లెక్సీలను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా, బీఆర్ఎస్ నేతలు ప్రతిఘటించారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల చర్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును పోలీసులు అణచివేస్తున్నారని ఆరోపించారు. మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## గంభీరావుపేటలో ఆకట్టుకుంటున్న ఉచిత యోగ కరాటే శిక్షణలు

**ఫోన్లకు చిన్నపిల్లల దూరం..**

**స్థానిక ఎస్సై తో పాటు, పలువురి నాయకుల అభినందనలు**

**గంభీరావుపేట మే 18(జనంసాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనిసమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్న బిఆర్ఎస్ నాయకులు చేరాల లహరిక నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో కేజీ టు పీజీ క్యాంపస్ ఆవరణలో 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం ఐదు గంటల నుంచి ఏడు గంటల వరకు కరాటే యోగ శిక్షణ ఇస్తూ వేసవి సెలవుల్లో పిల్లలు ఇంట్లో ఫోన్లకు అడాప్ట్ కాకుండా ఆత్మవిశ్వాసం శారీరక దురత్వం పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేరాల లహరిక నిఖిల్ గౌడ్ విజయవంతంగా నిర్వహిస్తూ యోగ అనంతరం విద్యార్థులకు సైదా అంబలి స్నాక్స్ అందిస్తున్నారు. శిక్షణ ఇస్తున్న కరాటే యోగ మాస్టర్ లు చిన్నపిల్లలకు ముఖ్యంగా మహిళ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ ధైర్యాన్ని పెంపొందించే ఫిట్నెస్ క్రమశిక్షణ వ్యక్తిగత వికాసం యోగ కరాటే ఎంతో దోహదపడతాయని చిన్నపిల్లలకు విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని స్థానిక ఎస్సై తో పాటు, పలువురు రాజకీయ నాయకులు, సందర్శించి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులు ఇంటి వద్ద ఫోన్లకు పరిమితం కాకుండా వారికి యోగ కరాటే వల్ల మానసిక వికాసం తో పాటు శారీరక దృఢత్వం పెంపొందించడానికి ముఖ్యంగా మహిళ చిన్నారులకు కరాటే వారికి ఎంతగానో దోహదపడ్డాయని. అలాగే శిక్షణ నిర్వహిస్తున్న లహరికకు నిఖిల్ గౌడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి. యోగ మాస్టర్ రమేష్. సంజీవరెడ్డి. కరాటే మాస్టర్ విక్రమ్ ఆంజనేయులు. నాయకులు పిట్ల బాబు. దోసల శంకర్. శ్రీనివాస్. సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## మార్నింగ్ వాక్, యోగ తో మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**మీ ప్రాణాలు రక్షించుకోండి : సుంకోజి రమేష్, దేవయ్య..**

**మార్నింగ్ వాకింగ్.. యోగ.. లో చిన్న పెద్ద లేకుండా పాల్గొనాలి : మార్నింగ్ వాకింగ్ ప్రేమికులు..**





**గంభీరావుపేట మే 18(జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో గత కొన్ని సంవత్సరాలుగా, మార్నింగ్ వాక్, యోగ ప్రేమికులు, ఆరోగ్యాన్ని కాపాడుకోండి మీ కుటుంబాన్ని నిలుపుకోండి, ఆరోగ్యాన్ని రక్షించుకోండి అనే నినాదంతో రోజూ ఉదయాన్నే మార్నింగ్ వాకింగ్ చేయడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది, మానసిక ఒత్తిడి తగ్గి రోజంతా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గాలనుకునే వారికి, కీళ్లు దృఢంగా మారడానికి మరియు రక్తపోటు, షుగర్ అదుపులో ఉండటానికి ఇది ఒక అద్భుతమైన వ్యాయామం అనియోగా అనేది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక సమతుల్యతను పెంపొందించే పురాతన భారతీయ విజ్ఞానం. ఇది ఆసనాలు, ప్రాణాయామం (శ్వాస నియంత్రణ) మరియు ధ్యానం ద్వారా మనస్సు, శరీరం మరియు శ్వాసను సమన్వయం చేస్తుందని, తెలిపారు సుంకోజి రమేష్, సంజీవరెడ్డి, రమేష్,వాసం శ్రీనివాస్, రాజు,నర్రాజు, దోషాల శ్రీనివాస్, బల్నార్సు, వినోద్, రాకేష్, మహేందర్, తదితరులున్నారు.



# ప్రజల భద్రతే లక్ష్యంగా పెద్దపల్లి పట్టణంలో నిరంతర తనిఖీలు

## సిఐ కే .ప్రవీణ్ కుమార్

**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్, ఐటీఐ కళాశాల పరిసర ప్రాంతాల్లో పెద్దపల్లి పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా అనుమానాస్పద కార్యకలాపాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా ప్రయాణికుల సామాన్లు, అనుమానిత ప్రాంతాలు, నిర్జన ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల భద్రతే లక్ష్యంగా కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతర తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.నేరాల నియంత్రణతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రాందాస్ అత్వలే ప్రజా సంబంధాల అధికారి గా టి రాజ్ కుమార్ నియామకం

**సుల్తానాబాద్,మే 18 (జనంసాక్షి) :** మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన సామాజికవేత్త రాజ్ కుమార్ ను కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ కేంద్ర మంత్రివర్యులు రాందాస్ అత్వలే తెలుగు రాష్ట్రాల ఎ ి ఆ ర ఓ గ నియామకమయ్యారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వలె ఆదేశాల మేరకు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఇంచార్జి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, టి.రాజ్ కుమార్ ను పి ఆర్ ఓ ,ప్రజా సంబంధాల అధికారి గా నియమించి నియామక పత్రాలు అందజేశారు.సోమవారం నుండి అమల్లోకి వస్తాయని తెలిపారు.





# ఆకస్మికంగా ఐకెపి సెంటర్ సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**కథలాపూర్, మే 18 (జనంసాక్షి)** కథలాపూర్ మండలం లోని తండ్రియాల గ్రామంలో అకస్మికంగా అడిషనల్ కలెక్టర్ శ్రీలత ఐకెపి సెంటర్ ని సందర్శించి అక్కడ సమస్యలపై రైతులు ని అడిగి తెలుసుకోవడం జరిగింది.



# ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 22న జాబ్ మేళా

## ○ జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫోన్‌పే కంపెనీలో మొత్తం 50 బిజినెస్ డెవలప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని, వయస్సు 18 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు. కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల నుండి రూ.22 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు పెద్దపల్లి, రామగుండం, జమ్మికుంట, మంథని, కాళేశ్వరం, కాటారం, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ హైపర్ టెన్షన్ దినోత్సవం

**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జిల్లా ఆసుపత్రి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్త పోటు అ సంక్రమిక నిశ్శబ్ద వ్యాధి, ఇది వచ్చినది తెలియదు. కావున 30 సంవత్సరములు వయస్సు దాటిన వారు రక్తపోటు పరీక్షలు చేయించు కోవాలి అని అన్నారు.ప్రస్తుత జీవనశైలి మార్పులు, ఒత్తిడి, తగిన వ్యాయామం లేకపోవడం, అధిక ఉప్పు ఆహారం తీసుకోవడం వలన హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) సమస్య వేగంగా పెరుగుతోంది. ఇది గుండెపోటు, పక్షవాతం, కిడ్నీ వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. హైపర్‌టెన్షన్ నివారణకు పాటించాల్సిన పలు సూచనలు చేశారు.ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి,ఉప్పు, నూనె, జంక్ ఫుడ్ తగ్గించాలి, పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి, ధూమపానం, మద్యపానం పూర్తిగా మానుకోవాలి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి, బీపీ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు క్రమం తప్పకుండా వాడాలి, తరచుగా బీపీ పరీక్ష చేయించుకోవాలి"ఉప్పు తగ్గిద్దాం –బీపీ నియంత్రిద్దాం""మీ రక్తపోటు తెలుసుకోండి – మీ గుండెను కాపాడుకోండి" అనే నినాదం తో పలు అవగాహన కార్యక్రమంలు ఈ సందర్భంగా నిర్వహిస్తున్నాం అని అన్నారు.ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బీపీ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ విజయ్, డా.సుష్మిత, పాలియేటివ్ కేర్ వైద్య అధికారి డాక్టర్ హరి కిషన్, ఎన్. సి.డి. కోఆర్డినేటర్ లు మధుసూదన్, తీట్ల రాజేశం, వి . శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండ్ జమున, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.





# రక్తదానంతోనే సాటివారికి ప్రాణదానం

## శ్రీమాతా డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు

**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో సంస్థ డైరెక్టర్ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కాసర్ల రాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదాల సమయంలో మరియు క్యాన్సర్,తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితులను కాపాడటంలో మనం చేసే రక్తదానం ఎంతో కీలకమని,ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని అన్నారు.18 నుండి 65 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి మెరుగుపడటమే కాకుండా గుండె జబ్బుల ముప్పు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని,రక్తదానంపై ఉన్న అపోహలను వీడి ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం శ్రీమాతా డెవలపర్స్ కుటుంబ సభ్యుల సమక్షంలో కాసర్ల రాజు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోగా,రక్తదానం చేసిన దాతలకు ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను,జ్ఞాపికలను అందజేసి అభినందించారు.కాగా,ఈ మెగా శిబిరంలో సేకరించిన 202 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ రంగ బ్లడ్ బ్యాంక్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్,నాయకులు పుల్లయ్య,శ్రీనివాస్ గౌడ్,జగన్,జెట్టి శ్రీనివాస్,కంపెనీ సీఎంఓ,డైరెక్టర్లు కోట మల్లేష్,బొడ్డు సుమన్,బొడ్డుపల్లి రవి,డాక్టర్ శ్రీనివాస్, పరశురామ్ గౌడ్,బండ రాజన్న,కామిరిశెట్టి శ్రీనివాస్,గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, సంతోష్,రమేష్,శ్రీధర్,సంపత్,విజయ్, ను,మేఘన,శ్రీజ,అనయ ఫౌండేషన్ ప్రతినిధి ఆకుల నవీన్,టిఐక్స్ హాస్పిటల్ ప్రతినిధులు,పెద్దపల్లి,గోదావరిఖని బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు వెంకటేష్,వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం

- ○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ○ 75 మంది దివ్యాంగులకు 94 సహాయ ఉపకరణాల పంపిణీ
- ○ దివ్యాంగుల స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో (ఆలీటంకో) సంస్థ ఆధ్వర్యంలో, సమగ్ర శిక్ష మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయం పెద్దపల్లి సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. దివ్యాంగులు విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సహాయ ఉపకరణాలు వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో మొత్తం 75 మంది దివ్యాంగులకు 94 ఉపకరణాలు అందజేశారు.వాటిలో ట్రై సైకిళ్లు, 6 సీపీ చెయిర్లు, 40 టీఎల్ఎం కిట్లు, 1 విజువల్లి ఇంపెయిర్డ్ కిట్ (సుగమ్య కేన్), 18 వీల్ చెయిర్లు, 28 హియరింగ్ ఎయిడ్స్, 1 రోలేటర్ పంపిణీ చేశారు.దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలు అందించడం ద్వారా వారి దైనందిన జీవితంలో మరింత స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద, సీఎంఓ కవిత, కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్, హెచ్ఎం అరుణ , అన్ని మండలాల ఐఈఆర్పీలు పాల్గొన్నారు.





## ఎల్బీనగర్లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ..

### - 41 డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థ 41వ డివిజన్ ఎల్బీనగర్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూపులలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తున్న క్రమంలో సోమవారం 41వ డివిజన్ ఎల్బీనగర్లోని స్వయం సహాయక సంఘాల్లోని గ్రూపు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఫ్లోర్ లీడర్ 41 డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య సరే మాట్లాడుతూ రాష్ట్రంలో గత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం అది కూడా నాణ్యతతో కూడిన చీరలను ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సూర్య అన్నారు ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్న క్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల్లోని మహిళలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరులో భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి చేరే విధంగా పనిచేయాలని సూర్య విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు రాణవేణి సుధీర్ , పోతరాజు నాగరాజు మెప్మా ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజన, పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## ఉత్పత్తి - ఉత్పాదకత పెంపే లక్ష్యంగా సమిష్టి చర్చలు

గోదావరిఖని, జనంసాక్షి:
సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ ఆదేశాల మేరకు జి.డి.కే 1,3 ఇంక్లైన్ గనుల ఆవరణలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రూప్ ఏజెంట్ యల్ రమేష్ అధ్యక్షత వహించగా, మొదటి, రెండవ బదిలీలలో ఉద్యోగుల సమక్షంలో కార్యక్రమం జరిగింది. "మన సంస్థ - మన గని - మన బాధ్యత" అనే అంశాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని నిర్వహించిన ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.



ఈ సందర్భంగా ఎజీఎం (ఐఈడీ) ఆంజనేయులు మాట్లాడుతూ, గనిలో పనిచేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు సమిష్టిగా కలిసి పనిచేస్తేనే ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని తెలిపారు. ప్రతి విభాగం పరస్పర సమన్వయంతో సమస్యలను చర్చించి, పరిష్కార మార్గాలను అమలు చేయాలని సూచించారు. సమిష్టి నిర్ణయాలు సంస్థ పురోగతికి దోహదపడతాయని పేర్కొన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి గనుల పని విధానం, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలవారీ ఉత్పత్తి లక్ష్యాలు, వాటి సాధనకు రూపొందించిన ప్రణాళికలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా వివరించారు. అనంతరం ఉద్యోగు లతో రక్షణ ప్రతిజ్ఞ చేయించి, భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ రంగు శ్రీను, ఎజీఎం ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ఏజెంట్ యల్ రమేష్, ఎస్వోఎం క్వాలిటీ బ్రహ్మాజీ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, గని మేనేజర్ సుదీర్ జక్కుల్వార్, ఎస్ఈసీహెచ్ రాజన్న, ఫిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, సంక్షేమాధికారి నిహాల్ సాయ, కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బి,జె,పి, బీ,ఆర్,ఎస్ ల మధ్య ఉద్రిక్తత

### ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు

**సిరిసిల్ల టౌన్ మే 18 (జనంసాక్షి)**



మైనర్ బాలిక లైంగిక వేధింపుల కేసులో నిందితుడైన బండి భగీరథ్ విషయంలోకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలంటూ సోమవారం సిరిసిల్లలోని పాత బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టగా బిజెపి శ్రేణులు అడ్డుకున్నాయి. ఇరువర్గాలు చెప్పులతో విసురుకోగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి, రెండు పార్టీల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు ఎలాంటి గొడవ జరగకుండా చూసేందుకు బిజెపి శ్రేణులను అంబేద్కర్ విగ్రహం వద్దకు తరలించారు. బిజెపి శ్రేణులు కేటీఆర్ కు చెందిన ఓ బినామి సంస్థ సంఘటనలో 27మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని కే,టీ,ఆర్ ఫ్లెక్సీ ని పట్టుకుని ఎమ్మెల్యే కే,టీ,ఆర్ ను అరెస్ట్ చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అంబేద్కర్ చౌక్ వద్ద బి,జె,పి నాయకులను పలువురిని స్టేషన్ కు తరలించారు. అనంతరం బి,ఆర్,ఎస్ నాయకులు తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మండలాల వారీగా చేరుకున్న బి,ఆర్,ఎస్ నాయకులు, కార్యకర్తలు, బండి సంజయ్ ఫ్లెక్సీని రోడ్డుపై పరిచి నిరసన వ్యక్తం చేసారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కొంతమంది బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.



## శాంతిభద్రతల్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### డి.ఎస్.పి నాగేంద్రా చారి



సిరిసిల్ల టౌన్ మే 18 (జనంసాక్షి)
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని మే 01 నుండి 31వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉన్నదని,దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు,ర్యాలీలు నిర్వహించారాదని డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు. సోమవారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో పోలీస్ వారి అనుమతులు లేకుండా ధర్నా చేసి పట్టణ కేంద్రంలో శాంతి భద్రతలకు,ప్రజా రవాణాకు విఘాతం కలిగించిన ఇరు వర్గాలపై సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసులు(క్రైం నంబర్ లు 270/2026,271/2026) నమోదు చేయడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీనాగేంద్రచారి తెలిపారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, అసత్య సమాచారాన్ని ప్రచారం చేసి జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత గ్రూప్ అడ్మిన్లను కూడా బాధ్యులుగా పరిగణిస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఈసందర్భంగా సూచించారు.



## మోత్కుపల్లి ని సన్మానించిన భవాని నారాయణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**
మాదిగ మహా శక్తి పెద్ద పెల్లి ఎంబీ గార్డెన్ లో జరిగిన మహాసభలో మాదిగల పెద్దన్న , మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులును శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గడపల్లి భవాని నారాయణ , ఎన్టిపిసి పట్టణ గౌరవ అధ్యక్షులు పుల్లూరి నాగభూషణం, ఎన్టిపిసి పట్టణ అధ్యక్షులు దొమ్మటి శేఖర్, ఈదునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తాళి,తప్ప పేరుతో తూకం ఎక్కువ వేస్తున్నారని రోడ్డుపై బైఠాయించిన అన్నదాతలు

**మల్లాపూర్:మే18,(జనంసాక్షి)**
మండలంలోని ముత్యంపేటలోని వరి ధాన్యము కొనుగోలు కేంద్రాలలో తాళి తప్ప పేరుతో తూకం ఎక్కువ వేస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా చేపట్టాడు. ఈసందర్భంగా నాగేష్ మాట్లాడుతూ ముత్యంపేట,రాఘవపేట రెండు గ్రామాలలో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని ధాన్యాన్ని కొనుగోలు చేయగా ముత్యంపేటలో మాత్రమే కిలో ధాన్యాన్ని తాళి తప్ప పేరుతో తూకం వేస్తున్నారని అన్నారు. ఖానాపూర్ మెట్పల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టగా విషయం తెలుసుకున్న మల్లాపూర్ ఎస్సై అనిల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోకులు ధర్నా చేస్తున్న రైతుల వద్దకు వచ్చి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ధర్నా చేస్తున్న రైతులకు మద్దతుగా మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముద్దం శరత్ గౌడ్,డబ్బా రమేష్ రెడ్డి,తెడ్డు రంజిత్,సుద్దాల చిన్న గంగారం,రైతులు ఏజిబి రాజారెడ్డి,మరిపెల్లి ప్రసాద్,మరిపెల్లి రవి, బీర్కులనందం,వాకిటి లక్ష్మారెడ్డి, నిమ్మల శేఖర్ రెడ్డి తో పాటు పలువురు రైతులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

